# 7. భారతదేశంలో స్వాతంత్ర్యోద్యమం

1. రక్షక కవాట సిద్ధాంత రూపశిల్పి **A.O హ్యూమ్.**
2. A.O.హ్యూమ్ బొంబాయి నందు 1885లో **భారత జాతీయ కాంగ్రెస్**ను స్థాపించెను.
3. భారత జాతీయ కాంగ్రెస్ మొదటి అధ్యక్షులు **ఉమేష్ చంద్ర బెనర్జీ.**
4. విభజించు పాలించు అనే సిద్ధాంతాన్ని అనుసరించిన వారు **బ్రిటీష్ వారు.**
5. మితవాదుల నాయకుడు **గోపాలకృష్ణ గోఖలే** (గాంధీజీ రాజకీయ గురువు).
6. 1966లో తొలి భారత రాజకీయ సంఘాన్ని స్థాపించిన వారు **దాదాభాయి నౌరోజి ( భారత కురువృద్ధుడు).**
7. అమృత బజార్ పత్రికను ప్రారంభించినది **శిశిర్ కుమార్ ఘోష్.**
8. అనీబిసెంట్ **ఐర్లాండు** దేశస్థురాలు.
9. దివ్యజ్ఞాన సమాజంను భారతదేశంలో స్థాపించినది **అనీబిసెంట్.**
10. హోమ్ రూల్ ఉద్యమాన్ని భారత్‌లో ప్రారంభించినది **అనీబిసెంట్.**
12. స్వరాజ్య నిధిని ఏర్పాటు చేసినది **బాలగంగాధర తిలక్.**
13. మహారాష్ట్రలో గణపతి, శివాజి ఉత్సవాలను ప్రారంభించినది **తిలక్.**
14. లోకమాన్య అనే బిరుదు ఎవరికి కలదు **బాలగంగాధర తిలక్.**
15. కేసరి, మరాఠా అనే పత్రికలను నిర్వహించినది **బాలగంగాధర తిలక్.**
16. భారత జాతీయ సైన్యాన్ని స్థాపించినది **నేతాజీ సుభాష్ చంద్రబోస్.**
17. వందేమాతర గీతాన్ని రచించినది **బంకించంద్ర చటర్జీ (బెంగాలీ రచయిత).**
18. స్వదేశీ సంస్థానాలను **సర్ధార్ వల్లభాయ్ పటేల్** భారతదేశంలో విలీనం చేసెను.
19. స్వరాజ్య పార్టీ స్థాపకులు **చిత్తరంజన్ దాస్ మరియు మోతీలాల్ నెహ్రూ.**
20. డ్రైన్ సిద్ధాంతాన్ని ప్రకటించిన వారు **దాదాబాయి నౌరోజి.**
21. పోలీసు చర్య ద్వారా భారత యూనియన్ లో విలీనమైన రాజ్యం **హైదరాబాద్.**
22. సర్ధార్ వల్లభాయిపటేల్‌కు గల బిరుదు **భారతదేశపు ఉక్కుమనిషి.**
23. బెంగాల్ విభజనకు వ్యతిరేకంగా వందేమాతర ఉద్యమము ప్రారంభమయిన సంవత్సరం **1905.**
24. 1905లో బెంగాల్‌ను విభజించినది **లార్డ్ కర్జన్.**
25. ముస్లింలీగ్ పార్టీ స్థాపించబడిన సంవత్సరం **1906.**
26. మింటో–మార్లే సంస్కరణలు చేసిన సంవత్సరం **1909.**
27. 1909 ఇండియన్ కౌన్సిల్ చట్టాన్ని **మింటో–మార్లే సంస్కరణలు** అంటారు.
28. 1919 ఇండియన్ కౌన్సిల్ చట్టాన్ని **మాంటేంగ్ చేమ్స్ ఫర్డ్ సంస్కరణలు** అంటారు.
29. రౌలత్ చట్టం చేయబడిన సంవత్సరం **1919.**
30. 1919 లో జలియన్ వాలాబాగ్ దురంతానికి కారకుడు **జనరల్ డయ్యర్ .**
31. సైమన్ కమీషన్ భారతదేశంలో పర్యటించిన సంవత్సరం **1927.**
32. 1930లో గాంధీ ఉప్పు సత్యాగ్రహాన్ని గుజరాత్ లోని **దండి**లో ప్రారంభించెను.
33. మూడు రౌండ్ టేబుల్ సమావేశములు **1930, 1931 మరియు 1932** సంవత్సరములలో జరిగినవి. (గాంధీజీ రెండవ సమావేశానికి హాజరైనారు)
34. 1935 చట్టంలోని ముఖ్యాంశము **భారత సమాఖ్య ఏర్పాటు.**
35. క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించిన సం. **1942.**
36. గాంధీజీ 1942లో క్విట్ ఇండియా ఉద్యమంలో **సాధించు లేక మరణించు** (Do or die) అని పిలుపునిచ్చారు.
37. జాతీయ ఉద్యమ దశలు: మూడు అవి
    1. **మితవాద యుగం** (1885–1905),
    2. **అతివాద యుగం** (1905–1920),
    3. **గాంధీ యుగం** 1920–1947)
38. మితవాద నాయకులు : **గోపాల కృష్ణ గోఖలే, ఫిరోజ్ షా మెహతా, దాదా బాయి నౌరోజి, W.C.** బెనర్జీ.
39. అతివాద నాయకులు : **బాల గంగాధర తిలక్, బిపిన్ చంద్ర పాల్, లాలా లజపతి రాయ్, అరవింద ఘోష్.**



**1930 దండి యాత్ర**



**1930 దండి నందు ఉప్పును తీసుకుంటున్న గాంధీజీ**



**స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొన్న మహిళలు**



**భగత్ సింగ్**



అమృత బజార్ పత్రిక స్థాపకుడు శశికుమార్ ఘోష్



బాలగంగాధర తిలక్

## ప్రశ్నలు – జవాబులు


తొలి రాజకీయ సంఘాన్ని స్థాపించిన దాదాభాయి నౌరోజి

**1. డ్రైన్ సిద్ధాంతం అనగానేమి ?**

**జ. డ్రైన్ సిద్ధాంతం – దాదాభాయి నౌరోజి**

1. బ్రిటీష్ వారు చౌక ధరలకు భారత ముడిసరుకులను కొని ఇంగ్లాండుకు తరలించేవారు.
2. ఇంగ్లాండులోని పరిశ్రమలలో వస్తూత్పత్తి చేసేవారు.
3. ఆ వస్తువులను తిరిగి భారతదేశానికి తెచ్చి అమ్మేవారు .
4. దీని వలన వారు అధిక లాభాలను పొందారు.
5. ఈ విధంగా భారతీయ సంపదను బ్రిటీష్ పాలకులు దోచుకున్న విధానాన్ని తెలిపేదే డ్రైన్ సిద్ధాంతము.
6. దీనిని ప్రతిపాదించినది దాదాభాయి నౌరోజి.


**చంద్ర శేఖర్ ఆజాద్**

**2. జాతీయ చైతన్యం పెంపొందడానికి దోహదం చేసిన అంశాలేవి?**

**జ. జాతీయ చైతన్యం పెంపొందడానికి దోహదం చేసిన అంశాలు:**

**I. ఆంగ్ల విద్య:**
బ్రిటీషు వారు ప్రవేశ పెట్టిన ఆంగ్ల విద్యను నేర్చుకున్న భారతీయులు స్వేచ్ఛ, సమానత్వం, ప్రజాస్వామ్యం అనే భావాలను తెలుసుకున్నారు.

**II. రాజకీయ ఏకీకరణ:**
పాలనా సౌలభ్యం కోసం ఆంగ్లేయులు ఏర్పరచిన రాజకీయ ఏకీకరణ భారతీయుల జాతీయ ఐక్యతకు దారితీసింది.

**III. ఆర్థికపరమైన దోపిడీ:**
బ్రిటిషువారి వల్ల హస్తకళాకారులు, రైతులు ఇబ్బందుల పాలయ్యారు. వారిలో అసంతృప్తి ప్రబలి జాతీయ చైతన్యం పెరిగింది.


మింటో–మార్లే–1909

**IV. సామాజిక మత సంస్కరణోద్యమాలు:**
ఆర్య, బ్రహ్మ, దివ్య జ్ఞాన సమాజాలు, రామ కృష్ణ మిషన్, ఆలీఘర్ ఉద్యమం సమాజంలోని మూఢ విశ్వాసాలను తొలగించి జాతీయ చైతన్యంను పెంచాయి.

**V. రవాణా సాధనాల అభివృద్ధి:**
టెలిఫోన్, టెలిగ్రాఫ్, రైల్వే వంటి రవాణా, సమాచార వ్యవస్థలు అభివృద్ధి చెందటం వల్ల వివిధ ప్రాంతాల ప్రజలు దగ్గరయ్యారు.

**VI. రాజకీయ సంస్థలు నిర్వహించిన పాత్ర :**
ముంబాయి, మద్రాసు, కలకత్తాలో ఏర్పాటైన తొలి రాజకీయ సంస్థలు ప్రజలయందు జాతీయ చైతన్యం పెంపొందించాయి.


రక్షక కవాట సిద్ధాంత రూపశిల్పి A.O హ్యూమ్

**VII. ఉన్నత ఉద్యోగాల నిరాకరణ:**
ఉన్నత ఉద్యోగాలను భారతీయులకు నిరాకరించటంతో విద్యావంతులు బ్రిటీషువారికి వ్యతిరేకంగా జాతీయ సమైక్యతను పెంపొందించారు.

**VIII. వార్తా పత్రికలు :**
అమృత బజార్, కేసరి, మరాఠా, సంజీవని వార్తాపత్రికలు ప్రజలలో జాతీయ చైతన్యాన్ని పెంపొందించాయి.

**3. భారత స్వాతంత్ర్యోద్యమంలో గాంధీజీ నిర్వహించిన పాత్ర ఏమిటి?**

**జ. భారత స్వాతంత్ర్యోద్యమం – గాంధీజీ పాత్ర**


**గాంధీజీ**

1. స్వాతంత్ర్యోద్యమంలో 1920 నుంచి 1947 వరకు గల కాలాన్ని గాంధీయుగం అని అంటారు.
2. 1919లో రౌలత్ చట్టానికి, జలియన్ వాలాబాగ్ దురంతానికి వ్యతిరేకంగా దేశవ్యాప్త ఉద్యమాన్ని ప్రారంభించారు.
3. 1920–22 సంవత్సరాల మధ్య నిర్వహించిన ఈ ఉద్యమాన్ని సహాయ నిరాకరణ ఉద్యమం అంటారు. చౌరీ చౌరా సంఘటనతో ఈ ఉద్యమం నిలిచిపోయింది.
4. గాంధీజీ 1930 లో ఉప్పు చట్టానికి వ్యతిరేకంగా దండి యాత్రను చేపట్టారు.
5. ఉప్పు సత్యాగ్రహంలో ప్రజలు ఉప్పు చట్టాలను ఉల్లంఘించారు.
6. అందువల్ల ఈ ఉద్యమాన్ని శాసనోల్లంఘన ఉద్యమం అని అంటారు.
7. 1942లో గాంధీజీ క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించారు.
8. క్విట్ ఇండియా ఉద్యమంలో గాంధీజీ ప్రజలకు "Do or Die" అనే నినాదాన్ని ఇచ్చారు.
9. Do or Die అంటే "చేయాలి లేదా మరణించాలి" అని అర్థం.
10. స్వాతంత్ర్యోద్యమ కాలంలో గాంధీజీ పలుమార్లు జైలు శిక్షను అనుభవించారు.
11. సత్యాగ్రహం, అహింస అనే సిద్ధాంతాలతో ఉద్యమాన్ని నడిపారు.
12. గాంధీజీ స్వాతంత్ర్య సముపార్జనలో కీలకపాత్ర పోషించారు.
13. ప్రజలచే జాతిపిత, బాపూజీ, మహాత్మా అని గౌరవంగా పిలువబడినారు.


హోంరూల్ ఉద్యమ ప్రారంభకులు అనీబిసెంట్

K. S. BOOKS BY K. SURESH - 9491775926

**4. రక్షక కవాట సిద్ధాంతం అనగానేమి?**




**జ. రక్షక కవాట సిద్ధాంతం**

1. బ్రిటీష్ వారి పాలన పట్ల భారతీయులు అసంతృప్తిగా ఉన్నారు.
2. వారిలోగల అసంతృప్తిని తొలగించడానికి అలెన్ ఆక్టేవియస్ హ్యూమ్ 1885లో భారత జాతీయ కాంగ్రెస్‌ను స్థాపించినాడు.
3. హ్యూమ్ దీనిని రక్షణ కవాటంగా పేర్కొన్నాడు.
4. భారతీయ నాయకులు దీనిని తమకు అనుకూలంగా మలచుకున్నారు.

**5. హోమ్ రూల్ ఉద్యమం గురించి వ్రాయండి.**



జలియన్ వాలాబాగ్ దురంతానికి కారకుడు డయ్యర్

జ. 1. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో బాల గంగాధర తిలక్, అనీబిసెంట్ 1915–16లో రెండు హోమ్ రూల్ ఉద్యమాలు ప్రారంభించారు.
2. యుద్ధానంతరం భారతదేశంలో స్వపరిపాలనను ప్రవేశపెట్టాలని దేశవ్యాప్త ప్రచారం చేపట్టారు.
3. అనీబిసెంట్ మద్రాసులోని అడయార్ నుండి, తిలక్ మహారాష్ట్ర నుండి ఈ ఉద్యమాన్ని నిర్వహించారు.
4. "స్వరాజ్యం నాజన్మహక్కు దానికి సాధించి తీరుతాను" అని తిలక్ గర్జించాడు.
5. ఈ ఉద్యమాలకు లభించిన ప్రజాదరణను సహించ లేక బ్రిటీషు ప్రభుత్వం నాయకులను జైలులో నిర్బంధిచింది.
6. 1918 నాటికి హోమ్ రూల్ ఉద్యమం ఆగిపోయింది.



సత్యపాల్



సైపుద్దీన్ కిచ్లూ

**6. జలియన్ వాలాబాగ్ దురంతం గురించి వ్రాయండి.**

**జ. జలియన్ వాలాబాగ్ దురంతం**

1. 1919లో బ్రిటీష్ ప్రభుత్వం రౌలత్ చట్టం చేసింది.
2. దీని ప్రకారం భారతీయులను అకారణంగా అరెస్ట్ చేసే అధికారం బ్రిటీష్ వారికి ఇవ్వబడింది.
3. బ్రిటీష్ వారు పంజాబ్‌లో సత్యపాల్ మరియు సైపుద్దీన్ కిచ్లూలను అరెస్టు చేసారు.
4. దీనికి నిరసనగా ప్రజలు అమృత్ సర్‌లోని జలియన్ వాలాబాగ్ వద్ద సమావేశమైనారు.
5. జనరల్ డయ్యర్ ఈ సమావేశంపై ఎలాంటి ముందు హెచ్చరికలు లేకుండా కాల్పులు జరిపాడు.
6. ఈ సంఘటనలో 1000 మందికి పైగా మరణించినారు.
7. దీనినే జలియన్ వాలాబాగ్ దురంతం అని అంటారు.
8. ఈ సంఘటనకు వ్యతిరేకంగా 1920లో సహాయనిరాకరణోద్యమం ప్రారంభించారు.



స్వదేశీ సంస్థానాలను విలీనం చేసిన వల్లబాయ్ పటేల్

**7. వందేమాతర ఉద్యమం గురించి వ్రాయుము.**

1. 1905లో లార్డ్ కర్జన్ పరిపాలనా సౌలభ్యం పేరిట బెంగాల్‌ను రెండు రాష్ట్రాలుగా విభజించినారు.
2. బెంగాల్‌లో పెరిగిపోతున్న జాతీయవాదాన్ని అణచుటయే అతని దురుద్దేశం.
3. విభజనను వ్యతిరేకిస్తూ 1905 ఆగస్ట్ 7వతేదీన వందేమాతర ఉద్యమం ప్రారంభమైంది.
4. బంకించంద్ర చటర్జీ రచించిన వందేమాతర గీతం ఉద్యమ నినాదమయింది.
5. విదేశీ వస్త్ర బహిష్కరణ, ఖద్దరు ధారణ ఇందులో భాగాలు.
6. బ్రిటీషువారు దమననీతితో ఈ ఉద్యమాన్ని అణచివేసారు.
7. ఈ ఉద్యమం ప్రజలందరిలో జాతీయవాద భావనలను రేకెత్తించింది.
8. 1911లో బ్రిటీషు ప్రభుత్వం బెంగాల్ విభజనను రద్దు చేసింది.



లార్డ్ కర్జన్



జాతీయ కాంగ్రెస్ మొదటి అధ్యక్షులు W.C బెనర్జీ



మితవాదుల నాయకుడు గోపాలకృష్ణ గోఖలే



సైమన్ బొలివర్



**ఖుదీరాం బోస్ బ్రిటీష్ వారిపై మొదటి సారిగా బాంబు విసిరిన యోధుడు**

K. S. BOOKS BY K. SURESH - 9441775926

**8. సహాయనిరాకరణోద్యమం గురించి వ్రాయుము.**

జ. **సహాయనిరాకరణోద్యమం**

1. 1919లో జలియన్ వాలాబాగ్ సంఘటనలో అనేక మంది భారతీయులు జనరల్ డయ్యర్‌చే చంపబడినారు.
2. అందుకు 1920లో గాంధీజీ సహాయనిరాకరణోద్యమాన్ని ప్రారంభించారు.
3. విదేశీ వస్తువస్తు బహిష్కరణ, ఖద్దరు ధారణ, పన్నులు నిరాకరణ ఈ ఉద్యమంలో భాగాలు.
4. ఈ ఉద్యమంలో అనేక మంది విద్యార్థులు, రైతులు, సామాన్య ప్రజలు పాల్గొన్నారు.
5. ఈ ఉద్యమానికి ఆర్థిక సహాయం కొరకు తిలక్ స్వరాజ్య నిధిని ఏర్పాటు చేసాడు.
6. ఖాదీ స్వాతంత్ర్య చిహ్నం అయింది.
7. 1922లో ఉత్తర ప్రదేశ్‌లోని చౌరీచౌరాలో ప్రజల శాంతియుత ఊరేగింపుపై పోలీసులు కాల్పులు జరిపారు.
8. దానితో ఆగ్రహించిన ప్రజలు పోలీసులపై చేసిన దాడిలో 22 మంది పోలీసులు మరణించారు.
9. ఉద్యమం హింసాయుతమైనందున గాంధీజీ సహాయనిరాకరణ ఉద్యమంను 1922లో నిలిపివేసారు.



వందేమాతర ఉద్యమం



సహాయనిరాకరణోద్యమం

**9. సైమన్ కమిషన్ గురించి తెలుపుము?**

జ. **సైమన్ కమిషన్:**

1. 1919లో మాంటేగ్ చేమ్స్‌ఫర్డ్ సంస్కరణలు చేసారు.
2. ఈ సంస్కరణల అమలుపై అధ్యయనానికి 1927లో ఒక కమిటీ నియమించబడినది.
3. బ్రిటిష్ ప్రభుత్వం సైమన్ అధ్యక్షతన ఏడుగురు సభ్యులు గల కమిటీని భారతదేశానికి పంపెను.
4. ఈ కమీషన్‌లో భారతీయులు ఎవరికీ ప్రాతినిధ్యం లేదు.
5. అందువలన భారతీయులు తీవ్రంగా వ్యతిరేకించారు.
6. కమీషన్ వెళ్ళిన ప్రతి చోట "సైమన్_గో బ్యాక్" నినాదంతో నిరసనలు తెలియజేశారు.




సైమన్ కమిషన్ వ్యతిరేక ఉద్యమం



సైమన్
1927

**10. ఉప్పు సత్యాగ్రహాన్ని గూర్చి తెలపండి.**

జ. **ఉప్పు సత్యాగ్రహం**

1. 1930లో బ్రిటిష్ ప్రభుత్వం ఉప్పు తయారు చేయువారిపై పన్ను విధించింది.
2. దీనిని గాంధీజీ వ్యతిరేకించెను.
3. గాంధీజీ 1930 మార్చి 12న దండి వరకు పాదయాత్ర నిర్వహించెను.
4. దండిలో ఉప్పు తయారు చేసెను.
5. గాంధీజీ శాసనోల్లంఘనకు పాల్పడెను.
6. దేశంలో పలు ప్రాంతాలలో ఉప్పు సత్యాగ్రహం జరిగెను.
7. 90 వేల మందిని అరెస్టు చేసి జైళ్ళలో వేసిరి.
8. దీనినే ఉప్పు సత్యాగ్రహం అని అంటారు.



భారత జాతీయ సైన్యం

**11. క్విట్ ఇండియా ఉద్యమాన్ని గూర్చి క్లుప్తంగా వ్రాయండి?**

జ. **క్విట్ ఇండియా ఉద్యమం**

1. 1942 ఆగష్టులో గాంధీజీ క్విట్ ఇండియా ఉద్యమాన్ని ప్రారంభించెను.
2. క్విట్ ఇండియా అంటే భారత దేశాన్ని వదిలి పెట్టు అని అర్థము.
3. ఆంగ్లేయులు భారతదేశాన్ని వదిలి పోవాలనే నినాదంతో ఈ ఉద్యమం తీవ్రంగా కొనసాగింది.
4. రైతులు, కార్మికులు, విద్యార్థులు, మహిళలు ఈ ఉద్యమాన్ని నిర్వహించారు.
5. ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, న్యాయస్థానాలు మూతపడ్డాయి.
6. పన్నుల చెల్లింపును నిలిపివేసిరి.
7. ఈ ఉద్యమాన్ని బ్రిటీషు వారు బలప్రయోగంతో అణచి వేసిరి.



నేతాజీ
సుబాష్
చంద్ర
బోస్

K. S. BOOKS BY K. SURESH - 9441775926